**Programme on Personality Development,**
**Self confidence ,Career Guidance & Goal Setting**
**Time Management and Memory Techniques etc on 30-3-2022**

# విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అభ్యశించాలి - ఉపకులపతి ఆచార్య తుమ్మల రామకృష్ణ



ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం **5**వ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎంసీ కేశవమూర్తి ఇంపాక్ట్ ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఉదయం వర్సిటీ శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు ఆడిటోరియంలో పర్సనాలిటీ డెవలప్మెంట్ సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కెరీర్ గైడెన్స్ అండ్ గోల్ సిట్టింగ్ టైం మేనేజ్మెంట్ మెమరీ టెక్నిక్స్ వంటి అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు ఇంపాక్ట్ ఫౌండేషన్ వారి ప్రేరణ ఉపన్యాసాలు అందించారు. .

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ద్రావిడ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య తుమ్మల రామకృష్ణ గారు మాట్లాడుతూ

ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణతో మెలుగుతూ విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని సూచించారు. చదువుపై ఎవరైతే ఏకీకృతం చేస్తారో వాళ్ళు మాత్రమే భవిష్యత్తులో రాణిస్తారని స్పష్టం చేశారు. మనం చదువుకొనేది ఒక్కటే, అలాగే మనకు బోధించే మాస్టార్లు కూడా ఒక్కటే క్లాసులో అందరూ ఒకేలాగా బోధిస్తారని, కానీ ఒక్కరికీ పాఠం చెప్పలేరు కనుక ప్రతి ఒక్క విద్యార్థి గురువు చెప్పిన పాఠాలను చక్కగా విని క్రమశిక్షణతో మెలిగితే ఉన్నత స్థాయికి చేరుకుంటారని అన్నారు.

అనంతరం ఇంపాక్ట్ ఫౌండేషన్ నడ్డి నారాయణ మాట్లాడుతూ... సేవచేసే ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఎదుగుదల వుంటుందని అన్నారు. మీ జీవితం మీ చేతుల్లోనే ఉంటుందని, నడవడిక, ప్రవర్తనపై భవిష్యత్తు ఆధారపడి వుంటుందని ఆయన తెలిపారు. అనంతరం డా.వి.అనంత కిరణ్ కుమార్, రత్నాశేఖర్ విద్యార్థుల భవిష్యత్తు ఉన్నత స్థాయికి సంబంధించిన ఎదుగుదలపై పలు అభిప్రాయాలను విపులంగా వివరించారు.


Dravidian University
NSS CELL
IMPACT
IMPACT Foundation
Jointly organising
CHIEF GUEST






DRAVIDIAN UNIVERSITY



